భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

2, ఏప్రిల్ 2026, గురువారం

భారత్ సమాచార్

# నర్సాపూర్ పట్టణంలో హనుమాన్ శోభయాత్ర



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: హనుమాన్ జయంతి సందర్భంగా నేడు నర్సాపూర్ పట్టణంలోనీ చెరువు కట్ట వద్దనున్న హనుమాన్ దేవాలయం నుండి చిన్నచింతకుంట సమీపంలో ఉన్న శ్రీ జల హనుమాన్ ఆలయం వరకు హనుమాన్ శోభయాత్ర నిర్వహించారు. ఈ  కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జి రాజి రెడ్డి పాల్గొన్నారు. అనంతరం శ్రీ జల హనుమాన్ ఆలయం ప్రత్యేక పూజలు నిర్వహించి,రామభక్త అంజనేయుని శుభాశీస్సులతో జిల్లా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో ఆనందగా జీవించాలని ఆ స్వామిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ రాజు యాదవ్,కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు హిందూ బంధువులు, తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar